

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

# నిజామాబాద్ కామారెడ్డి

ఆదివారం 25 మే 2025 5 పేజీలు




# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవు

## - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ఖరీఫ్ సీజన్లో వ్యవసాయదారులకు నకిలీ విత్తనాలు అమ్మినచో కఠిన చర్యలు తీసుకోబడతాయని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. నకిలీ విత్తనాలు జిల్లాల్లో లేకుండా చేసే కార్యచరణలు భాగంగా వ్యవసాయ ,పోలీస్ శాఖలతో సమావేశం ఏర్పాటు చేసి అధికారులకు పలు సూచనలు సలహాలు చేశారు. జిల్లాలో ఏర్పాటు చేసిన టాస్క్ ఫోర్స్ కమిటీ నకిలీ విత్తనాలు విత్తన నియంత్రణకు చేయవలసిన కార్యక్రమాల్లో వివరించడం జరిగింది. జిల్లా లో 34 వేల ఎకరాల్లో పత్తి పంట సాగుతుందని అంచనా నకిలీ పత్తి విత్తనాలు అరికట్టడానికి టాస్క్ ఫోర్స్ కమిటీ తనిఖీలు చేపట్టాలని బాధ్యులపై సంబంధిత చట్టాలు నమోదు చేసి కేసులు నమోదు చేయాలని సూచించారు. అజకృత లైసెన్సులు లేని కంపెనీలు ఉత్పత్తి చేసిన అధికృత లైసెన్స్ టీ లేని విక్రతల వద్ద ఉన్న నకిలీ లేబుల్స్ విడిగా ఉన్న రాత్రికి గ్రామాల్లోకి వచ్చిన విత్తన వ్యక్తులు వద్ద ఉన్నవి గడువు తేదీ ముగిసిన ముల్కనాథం తక్కువ జన్యు స్వచ్ఛత లేని విత్తనాలను నకిలీ విత్తనాలుగా పరిగణించడం జరుగుతుంది.జిల్లా లో ఐదు టాస్క్ ఫోర్స్ టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగింది. సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత సంవత్సరం నష్టపోయిన నకిలీ విత్తనాల వలన గ్రామాలు , రైతుల వివరాలు హెచ్డి కాటన్ బిజి 3 కలుపు మందులు తట్టుకొని పత్తి విత్తనాలు సాగుచేసిన గ్రామాలు రైతుల వివరాలు నుండి తీసుకోవాలని రైతులను చైతన్య పరచడానికి వివరాలు ఉన్న హరదీపికలు మధ్యవర్తుల ప్రమేయం పంచాయతీ కార్యదర్శుల ద్వారా ఆకస్మిక తనిఖీలు చేసి ఫిర్యాదులు (మిగతా 2లో)

### గ్రామ పాలన అధికారుల

# రాత పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

## - వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి :**



గ్రామ పాలన అధికారుల రాత పరీక్షను ప్రశాంత వాతావరణంలో, పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. ఆదివారం ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 1.30 వరకు కొనసాగనున్న రాత పరీక్షకు జిల్లాలో 331 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని అన్నారు. గ్రామ పాలన అధికారుల రాత పరీక్ష నిర్వహణ ఏర్పాట్ల విషయమై శనివారం హైదరాబాద్ నుండి సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జీ.పీ.ఓ పరీక్ష నిర్వహణ కోసం జిల్లాలో చేపట్టిన ఏర్పాట్ల గురించి కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు కమిషనర్ దృష్టికి తెచ్చారు. 331 మంది అభ్యర్థులు హాజరు కానున్న నేపథ్యంలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ఒక్కో గదిలో 32 మంది అభ్యర్థుల చొప్పున మొత్తం 11 గదులలో పరీక్ష నిర్వహించేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టామని అన్నారు . పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ, తగిన పోలీసు బందోబస్తుకు ఆదేశించామన్నారు. అదేవిధంగా ఏఎన్ఎం, ఆశా వర్కర్ ఉండేలా చర్యలు తీసుకున్నామని, పరీక్ష సమయానికి అనుగుణంగా ప్రత్యేక బస్సులు నడిపేలా ఆర్టీసీ అధికారులకు సూచనలు చేశామన్నారు.



నియమ (మిగతా 2లో)

### మార్గదర్శకాల ప్రకారం

# ఇందిరమ్మ ఇంటిని నిర్మించుకోవాలి

## - ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి



**సూర్య బాన్సువాడ**

ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ఇందిరమ్మ ఇళ్లను నిర్మించుకోవాలని ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి సూచించారు. శనివారం పట్టణంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు అలాట్మెంట్ కాపీలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని అన్నారు. ఐదు విడతల్లో నిర్మించుకున్న విధంగా బిల్లులు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్, మున్సిపల్ కమీషనర్ శ్రీహరి రాజు, నాయకులు నార్ల సురేష్, ఎజాజ్, ఖాలెక్ తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానానికి యువత ముందుకు రావాలి

## - మెగా రక్తదాన శిబిరం అభినందనీయం..

## - అడిషనల్ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ చైతన్య

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల ప్రాణాలను కాపాడడం కోసం మే 26, సోమవారం రోజున కామారెడ్డి రక్తదాతల సమూహం,లయన్స్ క్లబ్ ఆఫ్ వివేకానంద, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషనల్ (ఐవిఎఫ్) ఆధ్వర్యంలో ఆదిత్య హాస్పిటల్ కామారెడ్డిలో నిర్వహించనున్న మెగా రక్తదాన శిబిరానికి సంబంధించిన కరపత్రాలను అడిషనల్ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ చైతన్య రెడ్డి కార్యాలయంలో విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఏఎస్పీ చైతన్య మాట్లాడుతూ మాట్లాడుతూ రక్తదానానికి యువత ముందుకు రావాలని రక్తదానం ప్రాణదా నంతో సమానమని అన్నారు.తెలంగాణ వ్యాప్తంగా 10 వేల మంది తలసేమియా చిన్నారులు ఉండడం చాలా బాధాకరం అని,వారి ప్రాణాలను కాపాడడానికి రక్తదాన శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. రక్తదానం చేస్తున్న రక్తదాతలకు ప్రశంస పత్రాన్ని,స్టీల్ వాటర్ బాటిల్ ను ఆదిత్య హాస్పిటల్ వారి సహకారంతో అందజేయడం జరుగుతుందని నిర్వాహకులు తెలియజేశారు. రక్తదానం చేయాలనుకున్న రక్తదాతలు 9492874006 నెంబర్ కు సంప్రదించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు,లయన్స్ క్లబ్ ఆఫ్ కామారెడ్డి అధ్యక్షులు చిలువేరు మారుతి , కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్ ఉపాధ్యక్షులు పర్శ వెంకటరమణ లు పాల్గొనడం జరిగింది.

# మహిళా శక్తికి నిదర్శనం అహల్య భాయ్ హెూల్కర్

## - అర్బన్ ఎమ్మెల్యే శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ

**సూర్య ఇందూర్**

అహల్య భాయ్ హెూల్కర్ 300వ జయంతి ఉత్సవాల సందర్భంగా నీలకంఠేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజ హారతి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ హాజరయ్యారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతు లోకమాత మహారాణి అహల్యాబాయి హెూల్కర్ హిందూ దేవాలయాలకు గొప్ప మార్గదర్శకురాలు ,నిర్మాణకర్త అన్నారు.ఆమె భారతదేశం అంతటా వందలాది దేవాలయాలు ,ద్వారక నుంచి మొదలుకొని వారణాసి, ఉజ్జయిని, నాసిక్,గయ, వైద్యనాథ్ ఆలయం (మహారాష్ట్ర) వంటి ప్రాంతాల్లో ధర్మశాలలు నిర్మాణం చేశారన్నారు.1780లో ప్రసిద్ధ కాశీ విశ్వనాథ ఆలయ పునరుద్ధరణ,మరమ్మత్తు ఆమె అత్యంత ముఖ్యమైన కృషి ఉందని తెలియజేసారు.అహల్య భాయ్ పాలనలో పక్షపాతం లేకుండా న్యాయ పరిపాలన నిర్వహించడంలో ఖ్యాతిని సంపాదించిందని దానికి ఉదా: ఆమె తన ఏకైక కుమారుడిని ఏనుగుతో చితకబాది మరణశిక్ష విధించిండం అన్నారు. ఆమె తన పాలనలో పిల్లలు లేని వితంతువుల ఆస్తిని జప్తు చేసే సాంప్రదాయ చట్టాన్ని తొలగించడంతో సహా కొన్ని మైలురాయి నిర్ణయాలు కూడా తీసుకుందన్నారు.ఈ దేశ (మిగతా 2లో)



# ఎస్సీ ఎస్టీలపై జరిగే దాడులకు సంబంధించిన కేసులు వేగవంతంగా విచారణ చేపట్టాలి

## - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

షెడ్యూల్డ్ కులాలు, తెగలపై జరిగే దాడులకు సంబంధించిన నమోదైన కేసులపై వేగవంతంగా విచారణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శనివారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా. స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ వర్గాలపై జరిగే దాడులకు సంబంధించి నమోదైన కేసులపై విచారణ వేగవంతం చేయాలని, బాదితులకై సత్వర న్యాయం అందించేందుకు అధికారులు చర్యలు



తీసుకోవాలని అన్నారు. జిల్లాలో మారుమూల గ్రామాల్లో మూఢ నమ్మకాలపై తెలంగాణ సాంస్కృతిక సారధి కళా బృందాలచే అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ఎస్సీ,ఎస్టీ లకు సంబంధించిన పీడన నిరోధక చట్టం పై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. బాధితులకు చట్ట ప్రకారం పరిహారం నిధుల కేటాయింపుల మేరకు చెల్లించడం జరుగుతుందని తెలిపారు. కోర్టు స్టే కారణంగా కొన్ని కేసులు పెండింగులో ఉన్నాయని తెలిపారు. మండల, సబ్ డివిజనల్ స్థాయిలో సమావేశాలు నిర్వహించాలని తెలిపారు. ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లాడుతూ, జిల్లాలో మూఢ నమ్మకాలపై పోలీసు కళాజాత బృందాలచే అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీఓ వీణ, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారిణి రజిత, ఎస్సీ కార్పొరేషన్ ఈడి దయానంద్, డీఎస్పీ లు, ఎన్జీఓ లు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పదోన్నతులు పోలీస్ లకు మరింత బాధ్యతను పెంచుతాయి..

## పదోన్నతి పొందిన సంజీవ్ ని అభినందిస్తున్న జిల్లా ఎస్పీ..

**సూర్య రాజంపేట**

కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర రాజంపేట పోలీస్ స్టేషన్‌కి చెందిన హెడ్ కానిస్టేబుల్ బి. సంజీవు అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ (ఏఎస్ఐ)గా పదోన్నతి పొందిన సందర్భంగా ఆయనను హృదయపూర్వకంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ శాఖలో పదోన్నతులు సిబ్బందిపై మరింత బాధ్యతను పెంచుతాయని, ఈ పదోన్నతిని పొందిన అధికారులు రెట్టింపు ఉత్సాహంతో ప్రజల భద్రత, సేవలో కృషి చేయాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణతో విధులకు నిబద్ధంగా, కర్తవ్యబద్ధంగా పనిచేసే అధికారులకు తగిన గుర్తింపు, గౌరవం పోలీస్ శాఖ ఎప్పుడూ కలిగిస్తుందని అన్నారు.అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్



పదవికి పదోన్నతి పొందడం చాలా గొప్ప విషయం అని, ఇది సిబ్బంది కఠిన కృషి, సమర్పణకు ప్రతిఫలం అని పేర్కొన్నారు. పోలీస్ శాఖలో మంచి పనితనంతో సిబ్బంది ప్రతిభను మెరుగుపరచడం, సమాజంలో శాంతి,న్యాయాన్ని పునరుద్ధరించడంలో కీలక పాత్ర పోషిస్తారని ఆయన చెప్పారు. ప్రజల భద్రత కోసం మరింత కృషి చేయాలని, సమగ్ర పోలీస్ సేవలతో జనాల్లో విశ్వాసం పెంపొందించుకోవాలని డిఎస్పీ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఇతర ఉన్నతాధికారులు, జిల్లా పోలీసులు, ర్యాంకు సిబ్బంది కూడా పాల్గొన్నారు. పదోన్నతిని పొందిన శ్రీ బి. సంజీవు తన కుటుంబ సభ్యులు, సహచరులతో ఈ ఘనతను పంచుకున్నారు. ఆయన ప్రభుత్వ విధులు క్రమశిక్షణతో, సమర్పణతో నిర్వహిస్తారని డిఎస్పీ అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా సిబ్బంది మోటివేషన్ కోసం మరిన్ని శిక్షణలూ, కార్యక్రమాలూ అవసరమని తెలిపారు.ఇలా కమిట్మెంట్ తో పనిచేసే సిబ్బందికి పదోన్నతులు ఎప్పుడూ ప్రేరణగా మారుతాయని, భవిష్యత్తులో కూడా మెరుగైన సేవలను అందించేందుకు ఉత్తేజంగా నిలుస్తాయని జిల్లా ఎస్పీ చెప్పారు..

## గోవులను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు

**సూర్య- బిక్కనూర్**



గోవులను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ భాస్కర్ హెచ్చరించారు. శనివారం మండల కేంద్ర శివారులోని 44వ జాతీయ రహదారి టోల్ ప్లాజా వద్ద బక్రీద్ పండుగను పురస్కరించుకొని ఏర్పాటుచేసిన పోలీస్ చెక్ పోస్ట్ ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. గోరక్ష యాక్ట్ చట్టం ప్రకారం ఎవరైనా అక్రమంగా గోవులను తరలిస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని పోలీస్ సిబ్బందికి సూచించారు. గోవులను తరలించే క్రమంలో అనుమానాస్పదంగా ఉంటే స్థానిక గోశాలకు తరలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ దేవేందర్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతుల ధర్నా

**సూర్య- బిక్కనూర్**



పరిధాన్యపు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి రెండు నెలలు గడుస్తున్న ఇప్పటివరకు సామాన్య రైతులకు సంబంధించిన వరి ధాన్యపు కొనుగోలు చేయకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ రైతులు శనివారం మండల కేంద్రంలోని స్థానిక సినిమా టాకీస్ చౌరస్తా వద్ద రాస్తా రోకో నిర్వహించారు. గత నెల రోజులుగా చేతి కందిన పంటను రోడ్డుపై ఆరబెట్టి కొనుగోలు కోసం చూస్తే నాయకులకు సంబంధించిన వరి ధాన్యాన్ని ముందుగా కొనుగోలు చేశారని, దీంతో అకాల వర్షాలు కురిసి సామాన్య రైతులు తీవ్రంగా నష్టపోయామని, వెంటనే తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న సొసైటీ చైర్మన్ గంగాల భూమయ్య, ఎస్సై ఆంజనేయులు తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని హామీ ఇవ్వడంతో రైతులు శాంతించారు. రైతుల ధర్నాకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు మద్దతు తెలిపారు

## అనాధల ఆత్మ శాంతి కోసం కాశీలోని మణికర్ణికా ఘాట్ వద్ద కర్మ కాండలు.

**సూర్య ఇందూర్:**



ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ చేసే సేవా కార్యక్రమాల్లో ప్రధానంగా కనబతుండేది మానవత్వం, మంచితనం, కరుణతత్వమే అది వాస్తవ రూపంలో నిరుపిస్తు ఒదిరోడ్రపై దిక్కులేని అనాధ శవాలుగా తనువు చాలిస్తే మరణించింది మనలాంటి మనుషులేనని భాద్యతగా భావించి అంతిమ సంస్కారాలను నిర్వహిస్తుంది ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ...ఇప్పటి వరకు 133 అనాధ శవాలకు అంత్యక్రియలు నిర్వహించారు అయా మత సంప్రదాయాల ప్రకారం అంతిమ సంస్కారాలు నిర్వహించడం జరుగుతుంది అనాధ శవానికి సంబంధించి సమాచారం అందుకున్న వెంటనే సర్వం సిద్ధం చేస్తారు, భాద్యతగా భావిస్తుంటారు...
నేడు ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ చనిపోయిన అనాధ శవాలకి నేడు కాశీలోని మణికర్ణికా ఘాట్ వద్ద కర్మకాండలను నిర్వహించారు, మనిషికీ మనిషి భారమౌతున్న నేటి రోజుల్లో మానవత్వమే నిజమైన దైవత్వంగా భావిస్తు ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ అందరికి ఆదర్శంగా నిలుస్తుంది .ఈ కార్యక్రమంలో ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మద్దుకూరి సాయిబాబు, ఐలేని సంతోష్, ఇందూరు శేఖర్, విఙ్ఞేష్, తదితరులు పాల్గొన్నారు

## ఉపాధ్యాయుల శిక్షణ ముగింపులో సాంస్కృతి వేడుకలు

**సూర్య, లింగంపేట్**



లింగంపేట్ మండల ఉపాధ్యాయులకు కామారెడ్డి జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఇచ్చిన ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం శనివారంతో ముగిసిందని మండల విద్యాధికారి షౌకత్ అలీ తెలిపారు.శిక్షణ ముగింపులో ఉపాధ్యాయులు ఆటపాటలతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.వీరిని మండల విద్యాశాఖ అధికారి ప్రత్యేకంగా అభినందించి సన్మానం చేశారు.రిసోర్స్ పర్సన్ లకు ఎంఈఓ, శాలువ కప్పి సన్మానించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్,ఉపాధ్యాయులు ఎల్ఎఫ్ఎల్ హెడ్మాస్టర్లు 144 మంది పాల్గొన్నారు.

## గ్రామ పాలన అధికారుల రాత పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

(మొదటి పేజి తరువాయి)

నిబంధనలను తు.చ తప్పక పాటిస్తూ, ప్రశ్న పత్రాల బండిల్స్ తెరిచేలా చర్యలు తీసుకున్నామని కలెక్టర్ వివరించారు. పరీక్ష సామాగ్రిని సకాలంలో కేంద్రానికి చేరవేస్తూ, పరీక్ష ముగిసిన మీదట సీల్ చేసిన ఆన్సర్ షీట్ బండిళ్లను మూల్యాంకన కేంద్రానికి పంపించేలా తగిన ఏర్పాట్లు చేశామని అన్నారు. పరీక్షా కేంద్రంలో తాగునీటి వసతి, సరిపడా ఫర్నిచర్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని వివరించారు. ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కు అవకాశం లేకుండా ఇన్విజిలేటర్ లతో పాటు ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్ లను నియమించామని అన్నారు. నిర్ణీత సమయానికి ముందే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని, ఆలస్యంగా వచ్చే వారిని లోనికి అనుమతించబోమని అభ్యర్థులకు ఇప్పటికే సూచించామని తెలిపారు. ఈ సందర్భంగా సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ, ఎలాంటి లోటుపాట్లకు, గందరగోళానికి తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో సజావుగా రాత పరీక్ష నిర్వహించాలని సూచించారు. దివ్యాంగ అభ్యర్థులు పరీక్ష రాసేందుకు సహకరించే స్క్రైబ్ లు పదవ తరగతి లోపు విద్యార్హత కలిగి ఉండాలని సూచించారు.వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, అదనపు డీసీపీ బస్వారెడ్డి, ఆర్డీఓ రాజేంద్ర కుమార్, జీ.జీ కళాశాల ప్రిన్సిపాల్ రామ్ మోహన్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, తహసిల్దార్ బాలరాజు, హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా శక్తికి నిదర్శనం అహల్య భాయ్ హెూల్కర్

(మొదటి పేజి తరువాయి)

ప్రజలు ఎమర్జెన్సీ విధించి, హిందువులకు బలవంతంగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించి ఈ దేశాన్ని విచ్ఛిన్నం చేసిన ఇందిరా చరిత్ర కాదు తెలుసుకోవాల్సింది. అహల్య భాయ్, ఝాన్సీ లక్ష్మి భాయ్, రాణి రుద్రమ్మ, ఛత్రపతి శివాజిని తయారు చేసిన జిజియా భాయ్ లాంటి ధీర వనితల చరిత్ర తెలుసుకోవాలని,వారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు .నేడు సమాజంలో హిందువులపై జరుగుతున్నా దాడులు, హిందూ దేవాలయాలపైన జరుగుతున్నా దాడులను హిందువులుగా అందరం సంఘటీతం అయి ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాగోళ్ళ లక్ష్మినారాయణ, ప్రోగ్రాం కన్వినర్ పోతంకర్ లక్ష్మినారాయణ, కో కన్వినర్ ప్రవళిక, శ్రవంతి, జ్యోతి బిజెపి మండల అధ్యక్షులు, కార్పొరేటర్లు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవు

(మొదటి పేజి తరువాయి)

స్వీకరణకు ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయడం జరుగుతుందని టోల్ ఫ్రీ నెంబర్ కూడా త్వరలో ప్రకటించడం జరుగుతుందని ఆయన తెలిపారు .ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు వ్యవసాయ అధికారులు అగ్రికల్చర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు. జిల్లా జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లాడుతూ విత్తనాలు అమ్మిన వారిపై పిడియాక్ట్ నమోదు చేస్తామని తెలిపారు టాస్క్ ఫోర్స్ టీం వివరాలు జిల్లా అధికారులు తిరుమల ప్రసాద్ వ్యవసాయ అధికారి కామారెడ్డి కే నరసింహారెడ్డి అడిషనల్ ఎస్పీ కామారెడ్డి కే నగేష్ సీడ్ సర్టిఫికేషన్ అధికారి, బాన్సువాడ డివిజన్ బిచ్కుంద డిజైన్ ఎల్లారెడ్డి డివిజన్ కామారెడ్డి డివిజన్ ప్రత్యేక టాస్క్ పోస్టులను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు తప్పులు చేసిన బాధ్యులపై కేసుల్లో నమోదు చేయాలని ఆదేశించారు జిల్లాలో నకిలీ విత్తనాలపై సమాచారం తెలియజేయడానికి 89777462190 నంబర్ కు సమాచారం ఇవ్వాలని ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఫిర్యాదులు తీసుకోవడం జరుగుతుందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ఆశీష్ సన్వాన్ జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఎ ఎస్పీ చైతన్యరెడ్డి వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్ ఎడి ఎ లు ఎ ఓ లు తదితరులు పాల్గొన్నారు.

## పాలీసెట్ ఫలితాలలో చైతన్య విద్యానికేతన్ విద్యార్థుల ప్రతిభ

**సూర్య- బిక్కనూర్**





శనివారం విడుదలైన పాలిటెక్నిక్ ఎంట్రెన్స్ ఫలితాలలో మండల కేంద్రంలోని స్థానిక శ్రీచైతన్య విద్యానికేతన్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. పాఠశాలకు చెందిన బూర్ల ఋషికేష్ రాష్ట్రస్థాయిలో 462 ర్యాంకు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచారు. అలాగే పాఠశాలకు చెందిన విగ్నేష్ గౌడ్ 1076 ర్యాంకు సాధించగా, జక్కుల కౌశిక్ యాదవ్ 1480 ర్యాంకు సాధించాడు. కాగా పాలీసెట్ లో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులు పదవ తరగతిలో కూడా మండల టాపర్లుగా నిలవడం విశేషం. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బూర్ల రేణు కుమార్, ప్రిన్సిపాల్ అశోక్ యాదవ్, పాఠశాల ఉపాధ్యాయులు ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు.

# ఉపాధ్యాయులు నిత్య విద్యార్థు లు

సూర్య బాన్స్వాడ

ఉపాధ్యాయులు నిత్య విద్యార్థులు అని, శిక్షణ కార్యక్రమంలో వారు నేర్చుకున్న విషయాలు పాఠశాలలో విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలని బాన్సువాడ విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు అన్నారు. ఉపాధ్యాయుల శిక్షణ ఐదు రోజుల ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మండలంలోని బోర్లం ఉన్నత పాఠశాలలో ఐదు రోజుల శిక్షణ ముగింపు కార్యక్రమంలో నాగేశ్వర్రావు పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయుడు నిత్య విద్యార్థి కావునవారి సర్వీస్ లో భాగంగా జరిగిన శిక్షణ



కార్యక్రమం లో నేర్చుకున్న విషయాలను వారి పాఠశాల లో ఇంప్లిమెంట్ చేసి విద్యార్థుల జీవితాలను మెరుగు పర్చాలన్నారు. మండల రిసోర్స్ పర్సన్లు జిల్లాస్థాయిలో శిక్షణ తీసుకుని మండలంలో ని ఉపాధ్యాయులకు అంకిత భావంతో శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఇదే విధంగా ప్రతి ఉపాధ్యాయుడు పాఠశాలలో విద్యార్థులకు వారి కనుగుణంగా పాఠ్యాంశాలను బోధిస్తూ విద్యార్థుల అభివృద్ధికి పాఠశాల అభివృద్ధికి సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో, అయ్యాల సంతోష్, ప్రవీణ్ కుమార్, సుధాకర్ గౌడ్, పండరి, రవి కుమార్, రాజశేఖర్, శ్రీనివాస్, వాజీద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ

సూర్య - బాన్సువాడ



బాన్సువాడ పట్టణంలోని కోటగల్లి లో ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ప్రభుత్వ వ్యవసాయ శాఖ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్ లు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదలందరికీ ఇల్లు కట్టించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, అర్హులైన వారందరూ ఇల్లు కట్టుకోవడానికి ముందుకు వస్తే ప్రభుత్వం తరపున మంజూరు చేయడానికి తాము ఎప్పుడు సిద్ధంగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు, నాయకులు జంగం గంగాధర్, కృష్ణారెడ్డి, ఖాలెక్, రోహిత్, నార్ల సురేష్, మధుసూదన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జనుము, జీలుగు విత్తనాలను వెంటనే సరఫరా చేయాలి -చైర్మన్

సూర్య రాజంపేట



రాజంపేట మండల కేంద్రంలో శనివారం పిఎసిఎస్ చైర్మన్ ఒక ప్రకటన ద్వారా తెలుపుతూ వర్షాలు పడుతున్న నేపథ్యంలో రైతులు విత్తనాలు వేసే ఏర్పాట్లు చేసుకుంటున్నారు. దీంతో పెద్ద జనుము, జీలుగు విత్తనాలను ప్రభుత్వం వెంటనే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. రైతుల ఓపిక తగ్గిపోకముందే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. విత్తనాల లేఅవుట్ ఆలస్యమైతే పంటలు నష్టపోతాయి. అందువల్ల తక్షణమే పెద్దజనుము, జీలుగు విత్తనాల పంపిణీ చేపట్టాలని కోరుతున్నాం. రైలింగ్ ఆలస్యం అయితే రైతులు ఇబ్బందులు పడతారు..

## సహకార సంఘములో రాయితీపై జీలుగా విత్తనాల పంపిణీ

సూర్య.బీర్కూర్.



బీర్కూర్ మండల కేంద్రం లోని సహకార సంఘంలో శనివారం రోజు ఏవో కార్తీక్ ఆధ్వర్యంలో రాయితీపై జీలుగా విత్తనాలను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడు తూ 50 శాతం రాయితీపై 30 కిలోల జీలుగు బస్తాలు అందుబాటులో ఉన్నాయని పట్టా పాస్ పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్ పత్రాలు సహకార సంఘంలో సమర్పించి రాయితీ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు తిలకేశ్వరి రఘు, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు యామ రాములు, సొసైటీ కార్యదర్శి విట్టల్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మా ఇండ్ల నిర్మాణాలకు భూమిపూజ

సూర్య బాల్కొండ



బాల్కొండ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్లకు శనివారం భూమి పూజ చేసారు, ఈ సందర్భంగా లబ్ధి దారులు బాల్కొండ నియోజకవర్గం ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ కీ ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు, ఈ కార్యక్రమంలో బాల్కొండ ఈవో రజినీకాంత్ రెడ్డి, మండల యూత్ ఉపాధ్యక్షులు విక్కీ, యూనిస్, కుందార శ్రీనివాస్, మేక సతీష్, గోపు ఉషన్న, డోన్ పాల్ సాయన్న, పురుషోత్తం, పృథ్వీరాజ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## జాతీయ మానవ హక్కుల మండల కమిటీ ఎన్నిక

సూర్య.బీర్కూర్.



మండల కేంద్రంలో శనివారం రోజు జాతీయ మానవ హక్కుల జిల్లా చైర్మన్ విజయభాస్కరరావు ఆధ్వర్యంలో మండల కమిటీ ఎన్నుకున్నారు. బీర్కూర్ మండల కమిటీ అధ్యక్షుడిగా కళ్యాణ్, ఉపాధ్యక్షుడిగా షేక్ ఫెరోజ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు ప్రకటించారు. నూతన అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన వారికి చైర్మన్ విజయ భాస్కర్ శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు మాట్లాడుతూ మాపైన నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించడముతో పూర్తి బాధ్యతను సక్రమముగా నెరవేరుస్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## టీపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఘనంగా జన్మదిన వేడుకలు

సూర్య బాల్కొండ




బాల్కొండ మండల కేంద్రంలో బాల్కొండ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులు ఆధ్వర్యంలో టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బాల్కొండ మండల అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు సంజీవ్ గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అరవింద్, వేల్పూర్ మార్కెట్ డైరెక్టర్ ఇమ్రాన్ ఖాన్, మైనారిటీ అధ్యక్షుడు జావిద్, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి శ్రీనివాస్, ప్రవీణ్ గౌడ్, తౌటు గంగాధర్ గంగ మల్లు సట్ల ప్రవీణ్ బద్రి విద్యాసాగర్ తేజ బిట్టు రాము మజార్ కుందార శ్రీనివాస్ రియాజ్ వహాబ్ నవీన్ చాట్ల నరేష్ జలాల్పూర్ నర్సారెడ్డి గోపు ఉషన్న తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ప్రవేశాల కోసం కౌన్సిలింగ్

సూర్య- బాన్సువాడ.

బాన్సువాడ మండలం కోనాపూర్ హనుమాజీ పేట్ దుర్కిగ్రామంలో ఆంగ్లమధ్యమం లో ఇంటర్మీడియట్ ప్రవేశాల కోసం కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు ప్రాంతీయ సమన్వయ అధికారి గంగారం నాయక్, దుర్కి కళాశాల ప్రిన్సిపాల్ శ్యామలాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజన బాలికల గురుకుల కళాశాలలో 2025-26 సంవత్సరానికి గాను ఈ నెల 26 వ తేదీన ఉదయం 11 గంటలకు ఎంపీసీ, బైపీసీ గ్రుపులలో మిగిలిన సీట్లను దుర్కి కళాశాలలో ప్రవేశాలకు స్పాట్ కౌన్సిల్ ద్వారానిర్వహిస్తున్నామని వారు తెలిపారు. సూచించిన తేదీలో దరఖాస్తు చేసుకునే విద్యార్థులు సకాలంలో ఒరిజినల్ సర్టిఫికెట్లతో కళాశాలకు రావాలని కోరారు

## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ

సూర్య,లింగంపేట్



లింగంపేట్ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శనివారం ఎంపీడీవో నరేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర నారగౌడ్ మార్కౌట్ ఇచ్చి భూమి పూజ చేసారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో నరేష్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లను వేగవంతంగా ప్రభుత్వం ఇచ్చిన ప్లాను ప్రకారం గానే ఇంటి నిర్మాణం చేసుకోవాలని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఈఓ శ్రవణ్ కుమార్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ నగేష్, ఇందిరమ్మ కమిటి సభ్యులు కిరణ్, కాంగ్రెస్ నాయకులు సుప్పాల రాజు, లక్ష్మీనారాయణ, గ్రామ పంచాయతీ సిబ్బంది మునీర్, గ్రామస్తులు మారుతి, సుప్పాల నారాయణ, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించుకున్న కాంగ్రెస్ పార్టీ

సూర్య ఏర్గట్ల



నిజామాబాద్ జిల్లా ఏర్గట్ల మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు శివన్నోళ్ల శివకుమార్ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ ఆధ్వ ర్యంలో పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలను టపాకాయలను కాలుస్తూ కేక్ కట్ చేసి స్వీట్లుపంచుతు ఘనం గా నిర్వహించుకున్నారు. అనంతరం శివన్నోళ్ల శివకుమార్ మాట్లాడుతూ మహేష్ కుమార్ గౌడ్ సామాన్య కార్యకర్త స్థాయి నుండి రాష్ట్రంలో అత్యున్నత స్థాయికి ఎదిగిన మహా నాయకుడు అని ముఖ్యంగా వారు మన నిజామాబాద్ జిల్లా వాసి అయినందున మనము ఎంతో గర్వించాలని, అలాగేఆయన నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉంటూఇంకా ఎన్నో ఉన్నత పదవులు అధిష్టించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గడ్డం జీవన్, పన్నాల నర్సారెడ్డి, బద్దం లింగారెడ్డి, కూరాకుల బోర్రన్న, దండే బోయిన సాయన్న, దండబోయిన ఆశన్న, కుమ్మరి సహదేవ్, ముష్కు మోహన్, కుశసురేష్, మధాస్తుచిన్న భూమన్న, ఉషన్న తదితరులు పాల్గొన్నారు.

## మండల విద్యాధికారి చేతుల మీదుగా విద్యార్థినికి సన్మానం

సూర్య.బీర్కూర్.



ఇటీవల వెలువడినటువంటి ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షల్లో అర్హత సాధించిన సన్ రైజ్ పాఠశాల విద్యార్థిని ఏనుగుల ధనశ్రీ ని శనివారం రోజు మండల విద్యాధికారి చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. మండల విద్యాధికారి వెంకన్న మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుండి సైనిక పాఠశాలకు ఎంపిక అవ్వడం గొప్ప విషయమని, రాబోవు రోజులలో మరింత మంది విద్యార్థులు ఎంపిక అవ్వాలని ఆయన తెలియచేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మల్లెల రాజశేఖర్, ఉపాధ్యాయులు రజిత, సల్మాన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన ఏవో నవ్య

సూర్య నిజాంసాగర్



మహమ్మద్ నగర్ మండలంలోని గాలిపూర్ కొమలంచ, మహమ్మద్ నగర్ గ్రామాల్లో ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయ శాఖ అధికారిని నవ్య శనివారం తనిఖీ చేశారు. ఆయా దుకాణా ల్లోని స్టాక్ రిజిస్టర్లను ,విత్తనాల నిలువలను,ఎరువుల నిలువలను పరిశీలించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించాలని, నాణ్యమైన ఎరువులను విక్రయించాలని ఆమె డీలర్లకు సూచించారు. నకిలీ విత్తనాలను నకిలీ ఎరువులను అమ్మ వద్దని, ఎవరైనా నకిలీ ఎరువులను,నకిలీ విత్తనాలు విక్రయిస్తే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. ఎరువులను విత్తనాలను సరైన ధరలకు విక్రయించాలన్నారు.

## పాలీసెట్ లో 573వ ర్యాంకు సాధించిన మోడల్ స్కూల్ విద్యార్థిని పావని

**- ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ గాంధీ**

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మోడల్ స్కూల్‌కు చెందిన విద్యార్థిని పావని పాలిసెట్ ఎంట్రెన్స్లో రాష్ట్రస్థాయిలో బైపీసీ విభాగంలో 573వ ర్యాంకు సాధించినట్లు ప్రిన్సిపాల్ గాంధీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రిన్సిపల్ గాంధీ మాట్లాడుతూ ఆదర్శ పాఠశాల నుండి ఉత్తమ ర్యాంకుసాధించి నందుకు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ గాంధీ ప్రత్యేకంగా అభినందించారు ముందు ముందు పావనికి మంచి భవిష్యత్తు ఉందని ఇటు ఆదర్శ పాఠశాలకు అటు తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చిందని ఆయన అన్నారు అనంతరం ,ఉపాధ్యాయులు ఆదర్శ పాఠశాల విద్యార్థిని పావనికి అభినందనలు తెలియజేశారు.

## నకిలీ విత్తనాలను విక్రయిస్తే చర్యలు తప్పవు

**- ఏవో సాయి కిరణ్.**

**సూర్య, నాగిరెడ్డి పేట్**



నాగిరెడ్డిపేట్ మండలంలోని విత్తన ,ఎరువుల డీలర్లు తమ దుకాణాల్లో నాణ్యమైన విత్తనాలను మాత్రమే విక్రయించాలని, నకిలీ విత్తనాలు విక్రయిస్తే అట్టి డీలర్ల పై తగు చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి సాయి కిరణ్ హెచ్చరించారు. ఆయన శనివారం మండలంలోని తాండూర్ ,ధర్మారెడ్డి గ్రామాల్లోని విత్తన ,ఎరువుల షాపులను తనిఖీ చేశారు. షాపుల్లోని రిజిస్టర్లను తనిఖీ చేశారు. షాపుల్లో నిల్వ ఉన్న విత్తనాలను, ఎరువులను పరిశీలించారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతున్నందున మండల రైతులు విత్తనాలు ,ఎరువులను కొనుగోలు చేయను ఉండడంతో డీలర్లు తమ షాపుల్లో నాణ్యమైన విత్తనాలను విక్రయించాలని, కొనుగోలు చేసే ప్రతి రైతుకు తప్పనిసరి బిల్లులు ఇవ్వాలని ఆయన ఆదేశించారు. రైతులకు బిల్లులు ఇవ్వకుంటే అట్టి డీలర్లపై తగు చర్యలు తీసుకుంటామన్నారు. వచ్చిన స్టాక్ ను ఎప్పటికప్పుడు స్టాక్ రిజిస్టర్ లలో డీలర్లు నమోదు చేయాలని కోరారు. రైతులు నకిలీ విత్తనాలతో అప్రమత్తంగా ఉండాలని, నాణ్యమైన విత్తనాలను మాత్రమే కొనుగోలు చేసి అధిక దిగుబడులు సాధించాలని ఆయన కోరారు.

## బాధ్యతలు స్వీకరించిన తహశీల్దార్

**సన్మానించిన కాంగ్రెస్ నాయకులు**

**సూర్య కమ్మర్ పల్లి**



కమ్మర్ పల్లి మండల తహశీల్దార్‌గా గుడిమేల ప్రసాద్ శుక్రవారం రోజున బాధ్యతలు స్వకరించారు.బదిలీలో భాగంగా జగిత్యాల్ జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలో విధులు నిర్వహించి బదిలీ పై కమ్మర్ పల్లి మండల తహశీల్దార్ గా బాధ్యత నియమితులయ్యారు. ఇది వరకు కమ్మర్ పల్లి మండల తహశీల్దార్ గా విధులు నిర్వహించిన ఆంజనేయులు పెద్ద పల్లి జిల్లాకు మంథని డివిజన్ కు డిఏఓ బదిలీ పై వెళ్లారు.కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి తహశీల్దార్ జి. ప్రసాద్ కు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సుంకేట రవి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సుంకేట బుచ్చన్న, జిల్లా కిసాన్ ఉపాధ్యక్షుడు పడిగేల ప్రవీణ్,సీనియర్ నాయాకులు నిమ్మ ప్రసాద్ కార్యకర్తలు పాల్గొన్నారు..

## ఎస్.ఐ.ని సన్మానించిన మండల కాంగ్రెస్ నాయకులు

**సూర్య ఇబ్రహీంపట్నం**

ఇటీవల ఉత్తమ ఎస్ఎచ్ఓగా రాష్ట్ర డీజీపీ చేతుల మీదుగా సన్మానం పొందిన ఇబ్రహీంపట్నం ఎస్ఐ అనిల్‌ను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం పోలీస్ స్టేషన్ ఆవరణలో సన్మానం చేసారు. రాష్ట్ర స్థాయిలో ఈ అవార్డు రావడం గర్వకారణమని ఆయనను కొనియాడారు. నరేష్, జనార్దన్, రమేష్, పురుషోత్తం, రాజారెడ్డి, మారుతి, రామరాజు, ముతన్న, రామనుజం, అశోక్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఐదు రోజుల ముగింపు శిక్షణ లో మూస పద్ధతి నీ వీడండి విన్నుత పద్ధతిలో బోధించండి

**- ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయండి.**

**- విద్యాధికారి రాజులు...!**

**సూర్య ఎల్లారెడ్డి**




ఉపాధ్యాయుల ఐదు రోజుల్లో శిక్షణలో భాగంగా శనివారం కోర్స్ డైరెక్టర్ ఎల్ రాజులు మాట్లాడుతూ శిక్షణ ముగింపు సందర్భంగా ఉపాధ్యాయులకు 5 రోజులు ట్రైనింగ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి శిక్షణ లో వివరించిన పద్ధతులను మీ పాఠశాలలలో అమలు చేయాలి, ఈ మూస పద్ధతిని విడనాడి వినూత్న పద్ధతిలో బోధన చేయాలి ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలి విద్యార్థుల యొక్క ఎన్రోల్మెంట్ పెంచాలి, ఈ బడిబాట కార్యక్రమాన్ని సక్రమంగా వినియోగించుకొని సాధ్యమైనంతవరకు ఎన్రోల్మెంట్ పెంచే ప్రయత్నం చేయాలి, అని సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం కాబట్టి ఉపాధ్యాయులు విద్యార్థులకు చదువు యొక్క ప్రాముఖ్యత తెలియజేసి మన ప్రభుత్వ పాఠశాలలో ఎన్రోల్మెంట్ సంఖ్య గణనీయంగా పెంచాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉపాధ్యాయినిలు పాల్గొన్నారు

## ప్రమాదవశాత్తు మంజీరా నది నీటిలో మునిగి వ్యక్తి మృతి

**సూర్య , నాగిరెడ్డి పేట్**



గేదెలు మేత మేసుకుంటూ మంజీరా నది అవతలి ఒడ్డుకు వెళ్లడంతో వాటిని ఇంటికి కొట్టుకు రావడానికి మంజీరా నది దాటుతుండగా ప్రమాదవశాత్తు నీట మునిగి వ వ్యక్తిమృతి చెందిన సంఘటన మండలంలోని చీనూర్ గ్రామంలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై మల్లారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని చీనూరు గ్రామానికి చెందిన ఎనగండ్ల మొగులయ్య ( 47 ) తనకున్న ఆరు గేదెలను శుక్రవారం ఉదయం గ్రామ శివారులోని మంజీరా నది ప్రాంతానికి మేత కోసం తీసుకెళ్లాడు. గేదెలు మేత మేసుకుంటూ వెళ్లి మంజీరా నది అవతలి ఒడ్డు కుర్తివాడ శివారులోకి వెళ్లాయని, దీంతో తమ గేదెలను ఇంటికి కొట్టుకుని రావడానికి ఎనగండ్ల మొగులయ్య మంజీరా నది నీటిలోంచి అవతలి ఒడ్డుకు దాటుతుండగా మంజీరా నదిలో నీటి లోతు ఎక్కువగా ఉండడంతో లోతు తెలువక ప్రమాదవశాత్తు మంజీరా నది నీటిలో మునిగిపోయినట్టు ఎస్సై తెలిపారు. శనివారం ఉదయం గ్రామానికి చెందిన రోని గోపాల్, మేకల పోలు రాజ్ లు మంజీరా నది లోకి వెళ్లి గాలించగా మొగులయ్య మృతదేహం లభ్యం అయిందన్నారు. గ్రామస్తుల సహాయంతో మొగులయ్య మృత దేహాన్ని నీటిలోంచి వెలికి తీశామన్నారు. మృతుని భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి శవాన్ని ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించినట్టు, కేసును దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

## విద్యార్హత నిబంధనతో జీపిఓ పరీక్షకు చాలా మంది దూరం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ఈ నెల 25 ఆదివారం జరిగే జీపీవో రాత పరీక్షకు డిగ్రీ,ఐదేళ్ల సర్వీస్‌తో పాటు ఇంటర్ విద్యార్హత పెట్టా రని, దీనికి తోడు పాత సర్వీసును పరిగణనలోకి తీసుకోమని స్పష్టం చేయడంతో జిల్లాలో చాలామంది పూర్వ వీఆర్ఏలు,వీఆర్ఓలు జీపిఓ పరీక్షకు దూరమ య్యారని పూర్వ వీ.ఆర్.ఏ, వీ.ఆర్.ఓ.ల సంఘాల జగిత్యాల జిల్లా గౌరవ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమా ర్ పేర్కొన్నారు. పలు ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న వి.ఆర్.ఏ, వీ.ఆర్.ఓ.ల లో చాలా మంది విద్యార్హత లేని కారణంగా జీ.పి.ఓ పరీక్షకు దూరమయ్యా రని, పరీక్షలకు అర్హత కలిగి,హాజరవుతున్న అభ్యర్థులు ఎలాంటి ప్రశ్నలు అడుగుతారో సిలబస్ ఏమిటో తెలియక నిజంగానే పరీక్ష ఎదుర్కొంటున్నాం"ని ఆయన అసోసియేషన్ తరపున అభిప్రాయం వ్యక్తం చేశారు.

## నిందితుడి అరెస్ట్

**సూర్య కరీంనగర్**



శుక్రవారం నాడు కొత్తపల్లి మండలం కమాన్‌పూర్ నుంచి బద్దిపల్లి గ్రామానికి ఒంటరిగా వెళ్తున్న ఒక మహిళను అడ్డగించిన ఒక వ్యక్తి, డబ్బులు ఇవ్వమని ..ఇవ్వకపోతే చంపుతానని బెదిరించిన వ్యక్తినీ కొత్తపల్లి పోలీసులు అరెస్ట్ చేశారని కరీంనగర్ రూరల్ సీఐ ఏ. నిరంజన్ రెడ్డి తెలిపారు.ఈ ఘటనపై పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు నమోదు కాగా, కేసు దర్యాప్తు ప్రారంభించారు. విచారణలో నిందితుడు బద్దిపల్లి గ్రామానికి చెందిన 20 సంవత్సరాల వాయిదా సందీప్‌గా గుర్తించారు. నిన్నటి నుండి గాలింపు చర్యలు చేపట్టగా, ఈరోజు ఉదయం చింతకుంట చెక్‌పోస్ట్ వద్ద ఎస్ఐ సాంబమూర్తి తన సిబ్బందితో వాహనాలను తనిఖీ చేస్తుండగా, అనుమానాస్పదంగా బైక్‌పై వెళ్తున్న సందీప్‌ను అదుపులోకి తీసుకున్నారు.పోలీసుల విచారణలో నిన్న మహిళను బెదిరించి 4,000 రూపాయలు తీసుకున్నది తానేనని సందీప్ అంగీకరించాడు. ఆ డబ్బులలో ?500 ఖర్చు చేశానని, మిగిలిన 3,500 తన వద్దనే ఉన్నాయని చూపించాడు. అతని బైక్‌ను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ సాంబమూర్తి పంచనామా నిర్వహించి డబ్బులను, బైక్‌ను స్వాధీనపరచుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. నేడు తదుపరి చర్యల నిమిత్తం సందీప్‌ను కోర్టుకు రిమాండ్ తరలించడం జరిగింది.

---

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచాలి

**- మండల విద్యాధికారి ప్రభాకర్**

**సూర్య ధర్మారం**




ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచి పాఠశాలల బలోపేతానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని మండల విద్యాధికారి పోతు ప్రభాకర్ అన్నారు. ధర్మారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో గత ఐదు రోజులుగా జరుగుతున్న ఉపాధ్యాయ వృత్యంతర శిక్షణ కార్యక్రమం ముగింపు సమావేశంలో శనివారం నాడు అయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నత విద్యావంతులైన ఉపాధ్యాయ బృందం గుణాత్మక విద్యను అందిస్తుందని, ప్రభుత్వం అన్నిరకాల వసతులను సమకూర్చి విద్యాభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. ఉపాధ్యాయుల్లో నూతన బోధనపద్ధతులను ఎప్పటికప్పుడు నవీకరించటం కోసం ఈ ఐదు రోజుల వృత్యంతర శిక్షణ ఎంతగానో తోడ్పడుతుందని అన్నారు. మండలంలోని ఉపాధ్యాయులు అందరూ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచి బలోపేతం చేయాల్సిందిగా కోరారు. ఐదు రోజుల శిక్షణ విజయవంతం చేయడానికి కృషి చేసిన రిసోర్స్ పర్సన్ లను ఈ సందర్భంగా మండల విద్యాధికారి సన్మానించారు. అలాగే శిక్షణలో చురుకుగా పాల్గొన్న ఉపాధ్యాయులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సంతోషం మల్లారెడ్డి, నూతి మల్లయ్య రాములు, నున్సావత్ మోతిలాల్ నాయక్,రిసోర్స్ పర్సన్లు జాడి శ్రీనివాస్,గంకిడి వెంకటరమణ రెడ్డి, గుర్రాల గంగారెడ్డి, అడిసెర్ల సతీష్, సిరిపురం సునిల్, ఈగం సంతోష్, బి. జలపతి, హైమవతి క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు ఎదుల్ల ప్రేమ్ సాగర్, బట్టు కుమారస్వామి, కవిత, శ్రీలత,మండల విద్యావనరుల కేంద్రం సిబ్బంది సురేష్, సునీత, రాజు మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎద్దమ్మ తల్లి వార్షిక మహోత్సవంలో పాల్గొన్న జువ్వాడి

**సూర్య కోరుట్ల రూరల్**

యూసుఫ్ నగర్ గ్రామంలోని పెద్దమ్మ తల్లి జాతర మహోత్సవా నికి హాజరై పెద్దమ్మ తల్లిని దర్శనం చేసుకుని అనంతరం మహా అన్న దానం కార్యక్రమంను ప్రారంభిం చిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణ రావు. ఈ సంద ర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో వర్షాలు సమృ ద్ధిగా పడి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్య క్రమంలో పాల్గొన్న జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ గుగ్గిళ్ళ సురేష్, గౌడ్, మాజీ ఎంపీటీసీ ప్రియాంక, మండల బీసీ సెల్ అధ్యక్షులు ముక్కెర లింబాద్రి, కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, యూత్ కాంగ్రెస్ నాయకులు ఏలేటి మహిపాల్ రెడ్డి, నాయకులు సారుగు సురేష్, గోపు సురేష్, ముదిరాజ్ సంఘ అధ్యక్షులు బోండ్ల వెంకటస్వామి, రుద్రవేణి పెద్ద పోచయ్య, చొప్పరి నారాయణ, సభ్యులు పాల్గొన్నారు.